
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సిద్దిపేట 5

బుధవారం 27 మార్చి 2024



రంజాన్ వేళలు

ఇఫ్తార్ : బుధవారం సాయంత్రం: 6.35 గం.

సహర్ : గురువారం ఉదయం: 5.51 గం.

అమృత ధారకు దుబ్బాక దూరం

అధికారుల నిర్లక్ష్యమో, నాయకుల అలసత్వమో కానీ.. దుబ్బాకకు కేంద్ర మంచినీటి పథకం అమృత ధార అందని మావిగా మారింది. అమృత ధార మంచినీటి పథకాన్ని అతితక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. దుబ్బాకను మొదటి, రెండు విడతల్లోనూ అమృత ధార పథకంలో చేర్చకపోవడంతో అవస్థలు తప్పడంలేదు. దుబ్బాక పట్టణంలో కొత్త కాలనీలకు, కొత్త నిర్మాణాలకు మూడేళ్లుగా కనెక్షన్లు ఇవ్వలేదు. కొత్త కాలనీలకు కనెక్షన్లు ఇవ్వడానికి మిషన్‌భగీరథ నిర్వాహకులు ముందుకు రావడంలేదు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా సింగిల్‌మోటర్ల మీదనే అధారపడాల్సిన దుస్థితి.

- కేంద్రానికి ప్రతిపాదనలు పంపడంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం
- మిషన్ భగీరథపై నమ్మకం.. మూడేళ్లుగా లేని నల్లా కనెక్షన్లు
- ఎక్కడా లేని విధంగా సింగిల్‌ఫేజ్ మోటర్లు
- ప్రజలకు తప్పని మంచినీటి కష్టాలు



దుబ్బాకలో రెండు వైపులా విడతల వారీగా నీటి సరఫరా చేసే ట్యాంకు



దుబ్బాకలో నిర్మించిన మిషన్‌భగీరథ సంప్‌హౌజ్

దుబ్బాక, మార్చి 26: దుబ్బాక మున్సిపాలిటీలో 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు 40వేల మంది ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 5,885 మంచినీటి నల్లాలు ఉన్నాయి. మిషన్ భగీరథ ద్వారా ఒక్క మనిషికి అవసర మయ్యే 135 లీటర్లను ప్రభుత్వం సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు దుబ్బాక జనాభా ప్రకారం సుమారు 4లక్షల 75 వేల లీటర్ల నీటిని అందిం చాల్సి ఉంటుంది. కానీ కేవలం 3లక్షల 20 వేల లీటర్లను మాత్రమే ప్రస్తుతం అందిస్తున్నారు.

పాత ట్యాంకులే దిక్కు

దుబ్బాక మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పథకం కింద కేవలం 13 నీటి ట్యాంకులను మాత్రమే నిర్మించి చేతులు దులుపుకున్నారు. వాటి సామర్థ్యం సరిపోదని, మరో పది ట్యాంకులను నిర్మించాలని అధికారులు చెప్పినా విన కుండా అప్పటి ప్రభుత్వం పాతవాటినే కొనసాగించాలని సూచించింది. దీంతో దుబ్బాక మున్సిపాలిటీలోని సుమారు 20 పాత ట్యాంకులను వినియోగంలోకి తెచ్చారు. దుబ్బాకలో లక్షా 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకును రెండు సార్లు మిషన్ భగీరథ ద్వారా నింపి రెండు ప్రాంతాలకు రెండుసార్లు విడతల వారీగా నీటిని విడుదల చేస్తున్నారు. చెల్లాపూర్‌లో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకును కూడా రెండుసార్లు నింపి, రెండు వైపులా పూటకోసారి విడుదల చేస్తున్నారు. దుంపలపల్లి, ధర్మాజీపేట వార్డుల్లో కూడా అదే పరిస్థితి ఏర్పడింది. కాగా 2014కు ముందు నీటి నిర్వహణ గ్రామీణ నీటిపారుదల శాఖ పరిధిలో ఉండగా స్థానిక నీటివనరులను వినియోగించుకుని ట్యాంకు లను నిర్మించారు. వాటిలో సగానికి పైగా పూర్తి సామర్థ్యం లేకపోవడం, పైప లైన్ వ్యవస్థ కూడా సాంకేతికంగా లేకపోవడంతో అవస్థలు తప్పడంలేదు.

నిషేధించినా.. సింగిల్‌ఫేజ్ మోటర్లే దిక్కు

గత ప్రభుత్వం మిషన్‌భగీరథ పథకం ప్రారంభించి, సింగిల్‌ఫేజ్ మోటర్ల వినియోగాన్ని నిషేధించింది. దుబ్బాకలో మాత్రం సుమారు 215 సింగిల్‌ఫేజ్ మోటర్లను వినియోగిస్తున్నారు. దీనివల్ల వచ్చే సుమారు రూ.5లక్షల కరెంటు బిల్లు మున్సిపాలిటీ భారంగా మారుతున్నది. కొన్ని చోట్ల నేరుగా 5హెచ్‌పీ మోటర్ల ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారు. చెల్లాపూర్ వార్డు అంబేద్కర్ విగ్రహం వీధి, 2, 3వ వార్డుల్లో నేరుగా బోరుమోటర్ల ద్వారానే నీటి సరఫరా చేస్తున్నారు. ఇక్కడ మిషన్ భగీరథ నీరు కూడా అందడం లేదు.

30ఏళ్ల ముందుచూపుతో అమృతధార

పట్టణాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో సురక్షిత నీటిని అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అటల్ మిషన్ ఫర్ రిజువరేషన్ ట్రాన్స్‌ఫార్మేషన్ (అమృత్) పథకాన్ని 2015లో ప్రవేశపెట్టింది. అమృత ధార ద్వారా సుమారు రూ.53 కోట్ల వరకు ప్రతిపాదించుకునే అవకాశం ఉంటుంది. తగినన్నీ ట్యాంకుల నిర్మాణం చేపట్టి, నిరంతరం నీటి సరఫరా చేసే ఆస్కారం ఉంటుంది. జనాభా నిష్పత్తి ప్రకారం 5శాతం చొప్పున గణించి, 30 ఏళ్ల వరకు జనాభాకు ఎంత సామర్థ్యం కలిగిన ట్యాంకులు అవసరమో ఇప్పుడే నిర్మించవచ్చు. దుబ్బాకలో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రాతినిధ్యం వహించినా ఈ పథకం కింద చేర్చలేదు. దుబ్బాక కంటే తక్కువ జనభా కలిగిన చేర్యాలను చేర్చడం విశేషం.



మినీట్యాంకు వద్ద నీటిని పట్టుకుంటున్న మహిళలు

ఆస్పత్రి.. ఓపీ కోసమేనా?

- గజ్వేల్ మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో అందని ఐపీ సేవలు
- రూ.27.35కోట్లతో నూతన ఆస్పత్రి నిర్మాణం
- పరికరాలు లేక అందుబాటులోకి రాని కొత్త భవనం



గజ్వేల్ పట్టణంలోని మాతాశిశు ఆస్పత్రి

గజ్వేల్, మార్చి 26: గజ్వేల్‌లో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఆస్పత్రి భవనం కేవలం ఓపీ కోసమే అన్నట్లుంది. హంగూ, ఆర్భాటంతో గజ్వేల్ పట్టణ నడిబొడ్డున ఉన్న పాత ఆస్పత్రిని కూల్చి, నిర్మించిన మాతా శిశు ఆస్పత్రి ఉత్సవ విగ్రహంలా మారింది. గత ప్రభుత్వం రూ.27.35 కోట్లతో నిర్మించిన భవనంలో వసతులు కల్పించకపోవడంతో కేవలం ఓపీకి మాత్రమే పరిమితమైంది. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఆయా విభాగాలు అందుబాటులోకి రాకపోవడంతో ప్రత్యేక ఆస్పత్రి నిర్మాణానికి గత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని, 2019, డిసెంబరు 11న అప్పటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. 2023 అక్టోబరు 3న అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు భవనాన్ని ప్రారంభించారు. ఆస్పత్రిని ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఓపీకి తప్ప ప్రసూతిలకు వినియోగించడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నూతన భవనంలో ఓటీ, లేబర్ రూమ్‌లలో కావాల్సిన పరికరాలు పూర్తిస్థాయిలో సమకూరలేదు.



ఆస్పత్రి లాన్ మూసివేసిన దృశ్యం

ఇరుకు గదుల్లోనే వైద్య సేవలు

ప్రస్తుత జిల్లా ఆస్పత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తుండగా.. హైరిస్క్ కేంద్రం జిల్లా ఆస్పత్రిలోనే కొనసాగుతున్నది. దీంతో ఇరుకు గదుల్లో గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు వైద్యసేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రతీ నెల దాదాపు 350 డెలీవరీలు జరుగుతుండగా, ప్రతి రోజు వంద మందికి పైగా గర్భిణులు వైద్య సేవల నిమిత్తం వస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రతీరోజు ఆస్పత్రి రద్దీ ఉంటున్నది. నూతన భవనంలోకి ఆస్పత్రిని తరలిస్తే ఇబ్బందులు తొలిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే పలుమార్లు జిల్లా వైద్యాధికారులు టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఆయా పరికరాలను విడుదల చేయాలని కోరినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు పెడితే చర్యలు

- సిద్దిపేట సీపీ బి.అనురాధ



సిద్దిపేట క్రైం, మార్చి 26: సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ బి.అనురాధ హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున అందరూ పాటించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన, తప్పుడు పోస్టులు పెట్టే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ప్రజలు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసినా లేదా షేర్ చేసిన వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ కంట్రోల్ రూమ్ వాట్సప్ నంబర్ 8712667100కు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ముఖ్యంగా యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని, సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని సూచించారు.

రూ.2.33లక్షల నగదు పట్టివేత

నంగునూరు, మార్చి 26: ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2.33లక్షల నగదును ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నంగునూరు మండలం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం(ఎఫ్.ఎస్.టి) ముండ్రాయి, వెంకటాపూర్ రోడ్డులో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన రేసు బాలమల్లు తన వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2.33లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బును కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్‌లో డిపాజిట్ చేస్తామని అధికారులు తెలిపారు. గ్రీవెన్స్ అధికారులకు ఆధారాలు చూపించి నగదు రిలీజ్ చేయించుకోవచ్చని సూచించారు. తనిఖీల్లో ఎంపీడీవో హరిప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి, కానిస్టేబుళ్లు పరశురాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

అడుగంటుతున్న జలం.. ఆందోళనలో రైతాంగం

- ఆయిల్‌పామ్ మొక్కల రక్షణకు తంటాలు

నంగునూరు, మార్చి 25: మండల వ్యాప్తంగా భూగర్భ జల మట్టం రోజురోజుకు తగ్గిపోతున్నది. కొన్ని గ్రామాల్లో కొంత నిలకడగా ఉంది. తక్కువ నీటితో ఎక్కువ లాభాలు పొందవచ్చు అనే ఉద్దేశంతో మండలంలో కొందరు రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేశారు. వర్షాకాలం ప్రారంభంలో సమృద్ధిగా నీటి నిల్వలు ఉన్నప్పటికీ ఇప్పుడు భూగర్భ జలాలు అడుగంటుండడంతో ఆయిల్ పామ్ మొక్కలను దక్కించుకునేందుకు తంటాలు పడుతున్నారు. ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు పెడుతున్నారు. మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన తిప్పని రాజమల్లు నెలరోజుల వ్యవధిలో నాలుగు బోర్లు వేసినప్పటికీ చుక్క నీరు రాలేదు. నంగునూరు మండలానికి వాగు అవతలి గ్రామాలైన అక్కనపల్లి, గట్ల మల్యాల, కొండం రాజుపల్లి, ఖాత, ఘనపూర్, నంగునూరు గ్రామాల మీదుగా వెళ్తున్న వాగులో చుక్కనీరు లేదు. రంగనాయక సాగర్ నీటిని వాగులోకి వదిలితేనే ఇక్కడి రైతులు పంటలను రక్షించుకునే అవకాశం ఉంటుంది.



అక్కెనపల్లిలో ఆయిల్‌పామ్ మొక్కలకు ట్యాంకర్లతో నీటిని పడుతున్న రైతు

నేను పక్కా లోకల్..

- 25 సంవత్సరాలుగా సంగారెడ్డి జిల్లాలో ఉన్నా
- రూ.100కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తా
- 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫంక్షన్ హాళ్లు
- బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి

సంగారెడ్డి టౌన్, మార్చి 26 : సంగారెడ్డి జిల్లాలో 25 సంవత్సరాలుగా ఉంటున్నానని.. తాను పక్కా లోకల్ అని బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను నాన్‌లోకల్ అభ్యర్థిగా ఇతర పార్టీ నాయకులు దుష్ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో డ్వామాపీడీగా, జాయింట్ కలెక్టర్‌గా, జిల్లా కలెక్టర్ విధులు నిర్వహించానని.. ప్రస్తుతం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్‌లో నివాసం ఉంటున్నానని తెలిపారు. కేసీఆర్, హరీశ్‌రావుల ఆదేశాలతోనే తాను బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తన గెలుపు కోసం ప్రతీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. తనను గెలిపిస్తే పార్లమెంట్ పరిధిలో రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి పేదల విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిస్తానని తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఒకొక్కటి రూ.2 కోట్ల చొప్పున ఖర్చు చేసి 7 ఫంక్షన్‌హాళ్లను నిర్మిస్తానని, పేదలు ఉచితంగా శుభకార్యాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఓటమి భయంతోనే ఇతర పార్టీల నాయకులు తనను నాన్ లోకల్ ముద్రవేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి భారీ మెజార్టీ అందించేందుకు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, రైతులకు రూ.500 బోనస్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లో అదనంగా తులం బంగారం ఇస్తానని మోసం చేసిందని మండిపడ్డారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు సోషల్ మీడియాను నమ్ముకొని బీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రఘునందన్‌రావు కలెక్షన్ల కోసమే ఎలక్షన్లలో పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, మనోహర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అండతో ఇసుక అక్రమ రవాణా!

- డబ్బులు తీసుకుని సహకరిస్తున్నవైనం
- ఆరా తీస్తున్న పోలీసు నిఘా వర్గాలు!

నారాయణరావుపేట, మార్చి 26: పోలీసు అధికారుల అండతో నారాయణరావుపేట మండలం మీదుగా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ సాగుతున్నది. అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే కంచే చేను మేసిన చందంగా మారారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం వల్లే ఇసుక అక్రమ రవాణ జరుగుతున్నదని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. నారాయణరావుపేట మండలంలోని గ్రామాలు చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండడం, సిద్దిపేట-రాజన్న సిరిసిల్ల జిల్లాల సరిహద్దు కావడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల్లోని గ్రామాల నుంచి నారాయణరావుపేట మండలం మీదుగా సిద్దిపేటకు ఇసుక రవాణా జోరుగా సాగుతున్నది. ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లుగా మైనర్లే వ్యవహరించడంతో అవగాహన రాహిత్యంతో అతివేగంతో వాహనాలు నడుపుతున్నారు.

ఇసుక లోడు ఖాళీ చేసి వెళ్తుండగా డబ్బు వసూలు

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు చర్యలు తీసుకోవాల్సిన పోలుసులే దర్జాగా మామూళ్లు వసూలు చేస్తున్నారంటూ విమర్శలొస్తున్నాయి. పోలీసు శాఖలోని ఓ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ఇసుక ట్రాక్టర్ల యజమానుల నుంచి దర్జాగా మామూళ్లు వసూలు చేసినట్లు సమాచారం. ఇసుక లోడు ఖాళీ చేసి తిరిగి వెళ్తున్న వాహనాలను నారాయణరావుపేట మండలంలోని సిద్దిపేట జిల్లా సరిహద్దు గ్రామం వద్ద పట్టుకుని, సంబంధిత వ్యక్తులను పోలీసు వాహనాంలో కొంత దూరం తీసుకెళ్లి డబ్బులు తీసుకుని వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చర్యలు తీసుకుంటాం: సీఐ, శ్రీను

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటున్నామని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపారు. ఇప్పటికే శాఖ పరంగా చాలా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పైఅధికారుల నుంచి అక్రమ రవాణాను అరికట్టాలని పూర్తి స్థాయి ఆదేశాలు ఉన్నాయని, వారి ఆదేశాలను అనుసరిస్తూ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కింది స్థాయి అధికారులు మామూళ్లు తీసుకునే విషయం తన దృష్టికి రాలేదని, అలాంటి సంఘటనలు ఉంటే తప్పకుంటా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

మహాలక్ష్మి పేరిట మోసం

- రైతుబంధు పెంచలేదు.. ఉన్నది ముంచిండు
- వంద రోజుల్లోనే ప్రజలకు అర్థమయింది
- కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 26: అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. రైతులను మోసం చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. మెదక్‌లోని వైస్రాయ్‌గార్డెన్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహాలక్ష్మి పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మహా మోసం చేసిందని విమర్శించారు. వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ప్రజలకు అర్థమయిందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. కల్యాణ లక్ష్మితో తులం బంగారం ఎక్కడైనా ఇచ్చారా? పెన్షన్ రూ.4వేలు వస్తున్నదా? ధాన్యం మద్దతు ధర రూ.2,500కు పెంచారా? మహిళలకు రూ.2వేలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు బంధు సాయం రూ.15 వేలకు పెంచుతామన్నవారు.. కనీసం రూ. 10వేలు కూడా ఇవ్వలేకపోతున్నారని మండిపడ్డారు. కరోనా సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రుణమాఫీ చేస్తామన్న ఈ ప్రభుత్వం.. రేగోడ్ మండలంలో ఏపీజీవీబీ అధికారులు రుణాలు చెల్లించాలని నోటీసులిచ్చినా స్పందించడం లేదని మండిపడ్డారు. దేశం, రాష్ట్రం, రాజ్యాంగం గురించి తెలిసిన మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని గెలిపించుకుంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోవడంతోనే బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని పేర్కొన్నారు.

ఆలయాల పేరిట బీజేపీ రాజకీయం

బీజేపీ ఆలయాల పేరిట రాజకీయాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. దన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రూపాయి విలువ పడిపోయిందని విమర్శించారు. బీజేపీ పాలనలో ఆదానీ, అంబానీలే బాగుపడ్డారు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు ఓడించారని.. ఆయన ఎంపీగా ఎం గెలుస్తారని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రజలకు సేవలందించిన వెంకట్రామరెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు నెరవేర్చని విషయాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ అదనపు కలెక్టర్‌గా, కలెక్టర్‌గా ప్రజలకు సేవలందించిన తాను.. మరింత ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్నానని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్య కోసం రూ. వంద కోట్లు ఖర్చు పెడతానని ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతశేఖర్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, నాయకులు దేవేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చంద్రపాల్, మల్లికార్జున్‌గౌడ్, బట్టి జగపతి, చంద్రాగౌడ్, యమున, జితేందర్‌గౌడ్, ఏకే గంగాధర్, శేరి నారాయణరెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, భీమరి కిషోర్, విశ్వం, సమియొద్దీన్, బట్టి లలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సంగీత 70ఎంఎం - ఆర్.సిపురం | శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
శ్రీసాయిరాం 70ఎంఎం ఎ/సి - మల్కాజగిరి | గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | విష్ణువన్ సత్యం - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీపోలిస్ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్‌ఎల్ సోమ - మల్లాపూర్ | జీపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
నెక్సస్ సత్య - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ప్రిన్స్ షమ్మాన్ - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మాలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్
శాంతి 70ఎంఎం - నారాయణగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | విజేత 70 ఎ/సి - బోరబండ
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | మాహర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | ఆరాధన 70 ఎ/సి - తార్నాక
శ్రీరాములు 70 - మూసాపేట్ | ముక్త 35 ఎంఎం - ఆబిడ్స్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
రంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
సాయిరామ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | ముకుంద్ 70 - మేడ్చల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

పంచశీల ఎ/సి - ఆర్.సిపురం 11.00,2.00,6.00,9.00 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీమయూరి - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ ... మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 3వ వారం



కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40pm
విష్ణువన్ సత్యం - అమీర్‌పేట 4.20pm | మూవీమ్యాక్స్ - మాలాలి 3.30,9.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సిపురం 10.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

గుర్తు తెలియని వ్యక్తి అస్థిపంజరం లభ్యం

జహీరాబాద్, మార్చి 26: జహీరాబాద్ మండల పరిధిలోని తూంకుంట శివారులో గుర్తుతెలియని వ్యక్తి అస్థిపంజరం లభించిందని రూరల్ ఎస్‌ఐ ప్రసాద్ తెలిపారు. తూంకుంట శివారులోని అడవిలో అటవీశాఖ బీట్ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో చెట్లపొదలను తొలగిస్తున్న క్రమంలో మనిషి అస్థిపంజరం కనిపించింది. మృతుడి వయస్సు 65 ఏళ్లు ఉంటుందని చెప్పారు. ఫారెస్ట్ అధికారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



స్వప్న 70 - కాటేదాన్ తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమాల్ - ఆర్.సిపురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మియాపూర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జీపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌ఎల్ సోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్సస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | ప్రిన్స్ షమ్మాన్ - చింతల్
సుధా - శాలిబండ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మూవీమ్యాక్స్ - మాలాలి
విష్ణువన్ సత్యం - అమీర్‌పేట | జె.పి.సినిమాస్ - చందానగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో
SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాల్సిందే

● కంకర క్రషర్ ఎదుట గ్రామస్థుల ఆందోళన



కంకర క్రషర్ యాజమాన్యంతో మాట్లాడుతున్న గ్రామస్థులు, నాయకులు

హత్నూర, మార్చి 26: కంది మండల పరిధిలోని ఆరుట్ల గ్రామ శివారులో గల జీవీఆర్ కంకర క్రషర్ నుంచి వెళ్తున్న టిప్పర్ ఢీకొని గుండ్లమాచునూర్ గ్రామానికి చెందిన మొండి కృష్ణ(58) సోమవారం రాత్రి మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం గ్రామస్థులు పెద్దఎత్తున క్రషర్ వద్దకు చేరుకుని బైఠాయించారు. క్రషర్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. క్రషర్ యాజమాన్యం స్పందించకపోవడంతో సిబ్బందిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం అధిక లోడు, అతివేగంతో టిప్పర్లు వెళ్తుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది గాయపడ్డారని, పలువురికి అవయవాలు కూడా పోయాయని ఆరోపించారు. పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చినా.. లెక్క చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గ్రామస్థులు చేపట్టిన ఆందోళనకు ఆయా రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, స్థానిక నాయకులు కంకర క్రషర్ యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి ఇరువురికి పలు విధాలుగా నచ్చజెప్పి, రూ.15 లక్షల ఆర్థిక సహాయం ఇచ్చేలా ఒప్పించారు. దీంతో ఆందోళనకారులు శాంతించి అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ ఆందోళనలో లో ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్, నాయకులు శశిధర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కర్రె కృష్ణ, తంగేడుపల్లి సత్యం, యాదగిరి, శ్రీశైలం, అశోక్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA 7799090708

FAMILY ENTERTAINER ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15

మలయాళం వర్షన్


ఉత్సవాల సందర్భంగా అగ్నిప్రతిష్ఠ చేస్తున్న వేదపండితులు


ఉత్సవాలకు అంకురార్పణ చేస్తున్న దృశ్యం


హన్మంతరావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఈవో అన్నపూర్ణ

వైభవంగా చంద్రమౌళీశ్వరస్వామి ప్రతిష్ఠోత్సవాలు

- భక్తి పారవశ్యమైన శంభుగిరి కొండలు
- భారీగా తరలివచ్చిన భక్తులు

వర్గల్, మార్చి 26: వర్గల్ శంభుగిరి కొండలపై వెలసిన విద్యాధరి క్షేత్రంలో నూతనంగా నిర్మించిన చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ వ్యవస్థాపకుడు యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో శ్రీపరివార సమేత చంద్రమౌళీశ్వరస్వామి ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి నాచగిరి క్షేత్రం పీఠాధిపతులు మధుసూదనానంద సరస్వతీ స్వామిజీ హాజరు కాగా.. ఆలయ వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం చంద్రమౌళీశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొని యంత్రమూర్తి ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, దీక్షాధారణం, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, శాలా సంస్కారం, వాస్తు, యోగినీ, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర, లింగతోభద్ర మంటపదేవతా ఆవాహన ఉపచార పూజలు, వాస్తు పర్యగ్నికరణం, కుండసంస్కారం, అగ్నిప్రతిష్ఠాపన, ఆవాహిత దేవతాహవనములు, జలధివాసనం, నీరాజనంతో పాటు తదితర పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పూజల అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

జిల్లాలో అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో 29 నుంచి ఏప్రిల్ 9వ తేదీవరకు జరగనున్న స్వామివారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మంగళవారం దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ హన్మంతరావుకు ఆలయ కార్యనిర్వహణ అధికారి అన్నపూర్ణ అందజేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాల్సిందిగా కోరారు. ఆయనకు లక్ష్మీనృసింహస్వామి ప్రసాదంతో పాటు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, వేదపండితులు హరిప్రసాద్‌శర్మ, గోపాలకృష్ణశర్మ ఆలయ అధికారులు సుధాకర్, నరేందర్ పాల్గొన్నారు.

తల్లిని హత్య చేసిన కొడుకు

- మెదక్ మండలం రాజ్‌పల్లిలో ఘటన


దేవమ్మ(ఫైల్)

మెదక్ అర్బన్, మార్చి26: కన్నతల్లిని కొడుకు ఇటుకతో కొట్టి హత్య చేసిన సంఘటన మెదక్ మండల పరిధిలోని రాజ్‌పల్లిలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన ఆరెగూడెం దేవమ్మ(58) సోమవారం హోలీ పండుగ కావడంతో పక్కింటి వాళ్ల నుంచి షాంపూ తెచ్చుకోవడంతో కొడుకు నారాయణ తల్లితో రాత్రి గొడవపెట్టుకున్నాడు. మాటామాటా పెరగడంతో నారాయణ ఇటుకతో తల్లి తలపై బలంగా కొట్టడంతో తీవ్రగాయాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి అక్క ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మెదక్ రూరల్ సీఐ కేశవులు తెలిపారు.

చెరువులో గల్లంతైన ఇద్దరు మృతి

- మృతదేహాలు వెలికితీత


శంకర్, శ్రావణ్(ఫైల్)

జిన్నారం, మార్చి 26: వీరన్నగూడెం గ్రామ పరిధిలోని బీరన్న చెరువులో స్నానానికి వెళ్లి గల్లంతైన ఘటనలో మదుపాక శ్రావణ్(17), కొమురాళ్ల శంకర్(22) మృతదేహాలను మంగళవారం వెలికితీసినట్లు గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మృతులు సహా మరో పదిమంది స్నేహితులు హైదరాబాద్ శివారులోని సూరారంకు చెందినవారు. సోమవారం సాయంత్రం వీరంతా వీరన్న చెరువులో స్నానాలకు వచ్చారు. స్నానం చేస్తున్న క్రమంలో శ్రావణ్, శంకర్ గల్లంతయ్యారు. ఈ విషయాన్ని అంజనేయులు అనే వ్యక్తి శ్రావణ్ తండ్రికి ఫోన్‌చేసి చెప్పాడు. కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని గాలించారు. మంగళవారం ఉదయం చెరువులో ఇద్దరి మృతదేహాలను గుర్తించి, బయటకుతీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి పంపినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు శ్రావణ్ తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి


బైండ్ల ప్రశాంత్

మనూరు, మార్చి 26: విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందాడు. మనూరు మండలం బోరంచ గ్రామానికి చెందిన బైండ్ల ప్రశాంత్(26) నల్ల పోచమ్మ ఆలయ ఆవరణలో ఫాస్ట్‌ఫుడ్ షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం షాపులో పనిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి గతేడాది వివాహం జరిగింది. ప్రస్తుతం భార్య గర్భవతి అని స్థానికులు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

రామాయంపేట, మార్చి 26: భార్య కాపురానికి రావడం లేదని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జిల్లా కేంద్రమైన మెదక్‌లోని నవాబ్‌పేట ప్రాంతానికి చెందిన మొకిరె మహేష్(32), జ్ఞానేశ్వరి భార్యాభర్తలు. 8 ఏళ్ల క్రితం వివాహం కాగా.. వీరికి కుమారుడు(7), ఏడాదిన్నర కుమార్తె ఉన్నారు. అయితే మహేష్ ఎలాంటి పని చేయకుండా జులాయిగా తిరుగుతుండడంతో భార్య గొడవపడి సంవత్సరం క్రితం తల్లిగారి ఇంటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన మహేష్ రామాయంపేట మండల పరిధి అక్కన్నపేట-బిక్కనూర్ రైల్వే ట్రాక్‌పై పడుకుని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జీడిపల్లిలో వ్యక్తి అదృశ్యం


రమేష్(ఫైల్)

మనోహరాబాద్, మార్చి 26: వ్యక్తి అదృశ్యమైన సంఘటన మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన దొంతి రమేష్(30) బతుకుదెరువు కోసం జీడిపల్లికి వచ్చి అద్దెకుంటూ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య సునీత, కూతురు, కుమారుడు ఉన్నారు. సోమవారం రాత్రి తాగొచ్చి భార్యతో గొడవపడి, సోమవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆందోళన చెందిన భార్య చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్య భరితం

- ఆతిథ్య ఉపన్యాసంలో ప్రొఫెసర్ మధుర స్వామినాథన్
- త్రిపుర రైతులపై పుస్తకావిష్కరణ


మాట్లాడుతున్న ప్రొఫెసర్ మధుర స్వామినాథన్

పటాన్‌చెరు రూరల్, మార్చి 26: భారతదేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్య భరితమైనదని, వ్యవసాయ వర్గ సంబంధాలపై చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాల్సిన ఆవశ్యకత ఉన్నదని డాక్టర్ మధుర స్వామినాథన్ అన్నారు. బెంగళూరులోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్, ఆర్థిక విశ్లేషణ విభాగాధిపతి అయిన ఆమె మంగళవారం 'సమకాలీన భారతదేశంలో వ్యవసాయ సంబంధాలు' అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్, సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె తమిళనాడులో గమనించిన మార్పులను ప్రస్తావిస్తూ, గ్రామీణ భారతదేశంలోని వ్యవసాయ సంబంధాల సంక్లిష్ట, స్వభావంపై ఉపన్యసించారు. మనదేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భూస్వాములు, రైతులు, వ్యవసాయ కార్మికులతో సహా వివిధ తరగతులను అర్థం చేసుకోవడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. స్థానిక వైవిధ్యాలను, చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాలన్నారు. గ్రామీణ రుణం, భూమి యాజమాన్యం, గ్రామీణ భారతంపై పెట్టుబడిదారీ విధానం వంటి సమస్యలను ఆమె వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు సంధించిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. ఈ సందర్భంగా సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ రచించిన (ట్రైబ్ క్లాస్ లింకేజ్) త్రిపురలోని రైతాంగ ఉద్యమ చరిత్ర, రాజకీయాలు అనే పుస్తకాన్ని డాక్టర్ స్వామినాథన్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం త్రిపురలోని గిరిజన జనాభాలో వ్యవసాయ వర్గ సంబంధాల అభివృద్ధికి సంబంధించిన చారిత్రక అధ్యాయనాన్ని నివరిస్తుంది. డాక్టర్ ఖాన్ తన పరిశోధనా ప్రయాణం, ఈ పుస్తకాన్ని రచించడంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను పేర్కొన్నారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని స్వాగతించి పరిచయం చేశారు. డాక్టర్ రోమా వందన సమర్పణతో ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది.

డివైడర్‌ను ఢీకొన్న డీసీఎం

- హార్వెస్టర్ డ్రైవర్ మృతి


మృతిచెందిన హార్వెస్టర్ డ్రైవర్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ

నారాయణఖేడ్, మార్చి 26: పంట కోత యంత్రాన్ని (హార్వెస్టర్)ను డీసీఎంలో తీసుకెళ్తుండగా అదుపు తప్పి జాతీయ రహదారికి సంబంధించిన డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో వ్యాన్‌లోని హార్వెస్టర్‌పై నిద్రిస్తున్న డ్రైవర్ మృతిచెందాడు. స్థానిక ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన నిజాంపేట నుంచి పంట కోత యంత్రంతో డీసీఎం మంగళవారం తెల్లవారుజామున సంగారెడ్డి-నాందేడ్-అకోలా 161వ జాతీయ రహదారి గుండా బాచేపల్లి వైపు బయలుదేరింది. నిజాంపేట దాటగానే వేగంగా వెళ్తున్న డీసీఎం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో డీసీఎంపై ఉన్న పంటకోత యంత్రంపై నిద్రిస్తున్న దాని డ్రైవర్ కర్నాటకలోని భల్లారి జిల్లా సిరిగుప్ప తాలుకా దురూర్ గ్రామానికి చెందిన రాజాసాబ్(40) బలమైన గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

భరోసా లేని వలస కార్మికుల బతుకులు

- అరకొర వసతులతో ఇబ్బందులు
- కనీస సౌకర్యాలు కల్పించని ఇటుక బట్టీల యాజమాన్యాలు


ఉసిరికపల్లిలో టార్పాలిన్ కవర్లతో ఏర్పాటు చేసిన గుడిసెల్లో నివసిస్తున్న వలస కార్మికులు


కొత్తపేట రూప్లాతండాలోని ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికులు

శివ్వంపేట, మార్చి 26: ఇటుక బట్టీల్లో పనిచేయడానికి వచ్చిన వలస కార్మికుల జీవితాలకు భరోసా లేకుండాపోతుంది. బట్టీల యాజమాన్యాలు సరైన వసతులు కల్పించకపోవడంతో టార్పాలిన్ కవర్లతో వేసుకున్న గుడిసెల్లో కాలం వెళ్లదీస్తున్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట రూప్లాతండా, ఉసిరికపల్లితో కలిపి 20కి పైగా ఇటుక బట్టీలు ఉన్నాయి. బట్టీల్లో పనిచేయాడానికి ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 30 కుటుంబాలు బతుకుదెరువు కోసం వచ్చి పనిచేస్తున్నాయి. బట్టీల్లో పనిచేసే చోట కూలీలకు కనీస వసతులు కరువయ్యాయి. కనీసం ఉండేందుకు కూడా సరైన నీడ లేదు. టార్పాలిన్ కవర్లను గుడిసెగా వేసుకుని జీవిస్తున్నారు. ఇదిలా ఉండగా పొద్దంతా పనిచేస్తున్నా.. రోజుకు రూ.400 కూడా రావడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ కరువైంది. అలాగే కార్మికుల పిల్లల చదువు కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాల్సి ఉన్నా ఇటుక బట్టీల యాజమాన్యాలు అవేవీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కార్మికులకు తగిన వేతనంతో పాటు, వారి జీవితాలకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వీధి కుక్కల దాడిలో 28 గొర్రెలు మృతి

- రూ.2.50 లక్షల మేర నష్టం
- మరో ఘటనలో ఇద్దరికి గాయాలు


కుక్కల దాడిలో మృతిచెందిన గొర్రెలు

శివ్వంపేట, మార్చి 26: వీధికుక్కల దాడిలో 28 గొర్రెలు మృతిచెందగా.. ఇద్దరికి గాయాలయ్యాయి. శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన బండ యాదయ్య రోజు మాదిరిగానే సోమవారం సాయంత్రం గొర్రెలను మేపుకొచ్చి దొడ్డిలో కొట్టి వెళ్లాడు. కాగా మంగళవారం ఉదయం వెళ్లి చూసేసరికి కుక్కల దాడిలో 28 గొర్రెలు చనిపోయి ఉండగా.. మరో పది తీవ్రగాయాలతో పడి ఉండటంతో బాధితుడు బోరుమన్నాడు. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు రూ.2.50 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

మరో ఘటనలో..

కౌడిపల్లి, మార్చి 26: కౌడిపల్లి మండల పరిధి నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన చెల్ల శంకరయ్య సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ఆరుబయట నిద్రిస్తుండగా వీధికుక్కలు ఒక్కసారిగా ముఖంపై దాడి చేశాయి. ముక్కు పైభాగంలోని ఎముకతో పాటు మొహంపై తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆపరేషన్‌కు రూ.2 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారని కుటుంబీకులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన కుమ్మరి అర్జున్(5)పై వీధికుక్కలు మంగళవారం దాడిచేశాయి. వారంరోజుల క్రితం ఇదే పంచాయతీ పరిధిలోని పలువురు గిరిజనులపై కుక్కలు దాడి చేశాయని పేర్కొన్నారు. వీధికుక్కల బారి నుంచి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

- 'చేనుకు కంచె, రైతుకు ప్రాణ సంకటం' కథనానికి స్పందన


రాంరెడ్డిపేట్‌లో పంటలకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయొద్దని రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశం

కల్హేర్, మార్చి 26: అడవి పందుల బారి నుంచి వివిధ పంటలను కాపాడుకునేందుకు రైతులు విద్యుత్ కంచెలన ఏర్పాటు చేస్తే ఇకనుంచి కఠిన చర్యలు తీసుకుంటామని కల్హేర్ ఎస్ఐ వెంకటేశం హెచ్చరించారు. 'చేనుకు కంచె, రైతుకు ప్రాణ సంకటం' అనే శీర్షికన సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు కల్హేర్ ఉమ్మడి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం కల్హేర్ ఎస్ఐ వెంకటేశం రైతులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించారు. వారంరోజుల్లో ఇద్దరు యువ రైతులు పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలకు బలయ్యారని, రైతులు ఏ గ్రామంలోనూ పంటల రక్షణ కోసం విద్యుత్ కంచె ఏర్పాటు చేసుకోవద్దని చెప్పారు. ఎవరైనా అలా చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ గంగారాం, సిబ్బంది ఉన్నారు.

ఎండిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే


ఎల్లారెడ్డిగూడతండాలో పంటలను పరిశీలిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, మార్చి 26: నర్సాపూర్ మండలం ఎల్లరెడ్డిగూడ తండాలో నీరు సరిపడ అందక ఎండిన పంట పొలాలను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే సునీతారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను మోసపూరిత వాగ్దానాలతో పబ్బం గడుపుకుంటుందన్నారు. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయంతో పాటు భూగర్భ జలాలు అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో రుణమాఫీ చేయకుండా మోసం చేసిందన్నారు. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, శివకుమార్, సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, హుస్సేన్, లలిత పాల్గొన్నారు.

భామనికుంట శిఖం భూమి ఆక్రమణకు యత్నం

జిన్నారం, మార్చి 26: అల్లీనగర్ భామనికుంటలో శిఖం భూమి ఆక్రమణకు చేస్తున్న ప్రయత్నాలను స్థానికులు అడ్డుకున్నారు. అల్లీనగర్ సర్వే నెంబరు 27లో పలు అసైన్డ్ భూములను ఇటీవల పరిశ్రమలకు కేటాయించారు. స్థలాలు పొందిన పలు పరిశ్రమలు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న భామనికుంట శిఖం భూములను కూడా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం చేయగా స్థానికులు అడ్డుకున్నారు. రైతుల అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించవద్దని మాజీ వార్డుసభ్యుడు వీరేశంగౌడ్, స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు. చెరువు, కుంటల భూముల పరిరక్షణకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

బిల్డింగ్ పైనుంచి పడి బాలుడి మృతి


హర్మాన్ (ఫైల్)

నంగునూరు, మార్చి 26 : భవనంపై నుంచి పడి బాలుడు మృతి చెందిన సంఘటన నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మంగళవారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన రైసా బేగం గ్రామంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లలో నివాసం ఉంటున్నారు. రైసా బేగం భర్త ఎండీ సత్తార్ గతంలోనే మృతి చెందాడు. వారి పెద్ద కుమారుడు ఆరో తరగతి చదువుతున్న హర్మన్ (11) తన స్నేహితులతో కలిసి ఆడుకుంటూ కాలుజారి వారు ఉంటున్న భవనంపై నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాలుడిని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

పాశమైలారం పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం


ఎగిసి పడుతున్న మంటలు

పటాన్‌చెరు రూరల్, మార్చి 26: పాశమైలారం పారిశ్రామికవాడలోని ఎన్విరో వేస్ట్ మేనేజ్‌మెంట్ కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ పరిశ్రమలో ప్లాస్టిక్ వేస్టేజ్ రీసైక్లింగ్ జరుగుతున్నది. మంగళవారం బయట నుంచి వచ్చిన వేస్టేజ్ డంపింగ్ జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. సమాచారం అందుకున్న పటాన్‌చెరు ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాద సమయంలో పరిశ్రమ యజమాని లేకపోవడంతో నష్టం విలువ తెలియరాలేదు.

ప్రిన్సిపాల్‌పై ఉద్యోగిని ఫిర్యాదు

- లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడని పోలీసులకు విన్నపం
- అసత్యమన్న పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్

జోగిపేట, మార్చి 26: ప్రిన్సిపాల్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అందోలులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో బాధితురాలు పనిచేస్తున్నది. రెండేళ్ల కళాశాల ప్రిన్సిపాల్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని, తనకు లొంగకపోతే ఉద్యోగం మానేయాలని బెదిరిస్తున్నాడని పేర్కొన్నది. రెండేళ్ల ఇదేతంతు నడుస్తున్నదని, మారతాడని ఆశించినా ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. ఉద్యోగి ఫిర్యాదు మేరకు జోగిపేట ఎస్ఐ అరుణ్‌గౌడ్ మంగళవారం కళాశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. కాగా తనపై ఉద్యోగిని చేసిన ఆరోపణలు అవాస్తమని, పోలీసుల విచారణకు సహకరిస్తానని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

సెలవు దినాల్లోనూ గ్రంథాలయాన్ని తెరవాలి

● కలెక్టర్‌కు నిరుద్యోగుల వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నిరుద్యోగులు

సిద్దిపేట అర్బన్, మార్చి 26: పోటీ పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున సెలవుల్లోనూ జిల్లా గ్రంథాలయాన్ని తెరిచి ఉంచాలని నిరుద్యోగులు కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నామని, పండుగ సెలవుల్లో గ్రంథాలయాన్ని తెరవకపోవడంతో చదువుకునేందుకు ఆటంకమవుతున్నదని, లైబ్రేరియన్‌తో మాట్లాడి రోజూ తెరచి ఉంచేలా ఆదేశించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

డ్రోన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

● జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

మర్కుక్, మార్చి 26: రైతులు డ్రోన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, పైలెట్ శిక్షణ పొందిన తర్వాత మాత్రమే డ్రోన్ల ద్వారా మందు పిచికారి చేసుకోవాలని, మధ్యాహ్నం సమయంలో అలాగే గాలి వేగం సెకండ్‌కు 5 మీటర్లు కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో పిచికారి చేసుకోకూడదని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలియజేశారు. మండలంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ రంగంలో డ్రోన్ పాత్ర, ఉపయోగాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పొడి మందులు వాడినప్పుడు నాజిల్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని, హైటెన్షన్ వైర్లు ఎత్తయిన చెట్లు ఉన్నచోట జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. డ్రోన్ వాడకం కార్మిక వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఉత్పాదకతను పెంచుతుందని, సరైన సమయంలో సరైన మొత్తంలో పురుగు మందులను పిచికాని చేయడానికి డ్రోన్‌లను ఉపయోగపడతాయని ఫలితంగా తక్కువ వృథా, ఎక్కువ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. ఇఫ్కో సంస్థ సిద్దిపేట జిల్లాలోని 6 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు దాదాపు 16లక్షల విలువ గల డ్రోన్‌ను, వాహనాన్ని ఉచితంగా అందజేసినందుకు జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడికి జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ పి. వేణుగోపాల్‌రెడ్డి, రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్టీ అమరేష్, ఇఫ్కో జిల్లా మేనేజర్ చంద్రబాబునాయుడు, మండల వ్యవసాయాధికారి డా. నాగేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, కొండపోచమ్మ ఎఫ్‌పీసీ చైర్మన్ కొండల్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.



డ్రోన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

సహజ ఎరువుల వాడకంతోనే ప్రయోజనాలు

మద్దూరు, మార్చి 26: బెటర్ కాటన్ ఇన్సెంటీవ్ రైతులకు సహజ ఎరువుల వాడకంపై దేశ్‌పాండే స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మౌనిక అవగాహన కల్పించారు. మంగళవారం మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామంలో దేశ్‌పాండే స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడారు. సహజ ఎరువుల వాడకంతోనే దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. రసాయనిక ఎరువుల వాడకంతో భూసారం దెబ్బతిని ఆర్థకంగా కలిగే నష్టాలతో రైతులు కోలుకోరని, భూసారం పెంపుకు సహజ ఎరువులైన పచ్చిరొట్ట, వర్మి కంపోస్టు, పశువుల పేడతో ఎరువుల తయారు చేసుకుని, పంటలకు వాడుకోవాలని సూచించారు. సహజ ఎరువులతో పంట దిగుబడి పెరగడంతో పాటు ఆర్థికంగా రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లీడ్ పార్మర్లు మారెళ్ల లక్ష్మారెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డిలకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవ్‌పాండే సభ్యులు రాజు, మహేష్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్



దొమ్మాటలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ఏసీపీ పురుషోత్తంరెడ్డి

దౌల్తాబాద్,మార్చి26: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొమ్మాట, సూరంపల్లిలో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఎవరైనా డబ్బు, మద్యం ఇచ్చేందుకు ప్రయత్నిస్తే తిరస్కరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్, ఏఎస్ఐ సాయిలు, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

టోల్‌ప్లాజా సెక్యూరిటీని ఢీకొట్టిన బస్సు

కొండపాక, మార్చి 26: మండలంలోని దుద్దెడ శివారులోని టోల్‌ప్లాజా వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీని మంగళవారం ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దుద్దెడ టోల్‌ప్లాజాలో విధులు నిర్వహిస్తున్న రాజబాబును సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతివేగంగా ఢీకొట్టింది. దీంతో రాజబాబుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను వెంటనే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రెండు గంజాయి మొక్కల స్వాధీనం

దౌల్తాబాద్, మార్చి 26: గంజాయి సాగు చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోని తీసుకున్న సంఘటన మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకున్నది. ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సూరంపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య తన ఇంటి అవరణంలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు మిరుదొడ్డి ఎక్సైజ్ ఎస్ఐ సరిత, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్ ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో అక్రమంగా సాగు చేస్తున్న 2 గంజాయి మొక్కలను పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

చీటింగ్ కేసులో నేరస్థుడికి సంవత్సరం జైలు

సిద్దిపేట క్రైం, మార్చి 26: చీటింగ్ కేసులో నేరస్థుడికి సంవత్సరం జైలు శిక్షతో పాటు 1000 రూపాయలు జరిమానా విధించిన సంఘటన సిద్దిపేట పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. 2014లో చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామానికి చెందిన నేరస్థుడు బొల్లిపల్లి విజయ్ సిద్దిపేట పట్టణానికి చెందిన ధర్మారం రాజిరెడ్డి కూతురికి మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తానని రెండు, మూడు దఫాల్లో రెండు లక్షల రూపాయలు తీసుకుని మోసం చేశాడు. డబ్బులు ఇవ్వమని అడగగా ఇవ్వకపోవడంతో రాజిరెడ్డి కోర్టులో కేసు వేశాడు. అప్పటి ఎస్ఐ వరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నేరస్థుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండుకు పంపించారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మంగళవారం ఇరువురి వాదనలు విని నేరం రుజువైనందున నేరస్థుడికి 1 సంవత్సరం జైలు శిక్ష, రూ .1000/ జరిమానా విధించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం. రూప వాదనలు వినిపించారు, కోర్టు కానిస్టేబుల్ స్వామి, శరత్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు కీలకపాత్ర వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ కేసు దర్యాప్తు చేసిన అధికారులను, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను అభినందించారు.

బైక్ దొంగ అరెస్ట్, రెండు బైకులు స్వాధీనం

కుక్కునూరుపల్లి, మార్చి 26: బైకుల దొంగను కుకునూరుపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన కండ్లకోయ మురళీ (40) బైకు దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. కుకునూరుపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ లాయిక్ పాషా శనివారం రాత్రి తన బైక్ మసీదు ఎదుట పార్కు చేసి లోపలికి వెళ్లాడు. మళ్లీ వచ్చి చూసేసరికి బైక్ కనబడలేదు. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మంగళవారం ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో మంగోల్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మురళీ మరో బైక్ పై వెళ్తుండగా పోలీసులు పట్టుకుని విచారించగా దొంగతనం చేశానని ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్టు చేసి రెండు బైకులను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు

వంద రోజుల పాలనను ప్రజలు గమనిస్తున్నారు

● బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట టౌన్, మార్చి 26: కాంగ్రెస్ వందరోజుల పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలంతా ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు పాల సాయిరాంలు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో కన్నా ఎక్కువ మెజారిటీతో వెంకట్రామారెడ్డిని గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు అంతా కృషి చేయాలని సూచించారు. ఈనెల 29న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సమావేశానికి సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్‌లాల్, వజీర్, మోయిద్, రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పెర్క మధు, మెరుగు మహేష్, రెబల్ రమేష్, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

12 గంటలకే పల్లె దవాఖానాకు తాళం

దూళిమిట్ట, మార్చి 26: పల్లె దవాఖానలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాలి. పర్యవేక్షణ లేకపోవడంతో దూళిమిట్ట పల్లె దవాఖానను 12 గంటకే సిబ్బంది మూసివేస్తున్నారు. ఒక్కోరోజు అసలు దవాఖానను తెరవడం లేదనే ఆరోపణలు వినబడుతున్నాయి. 12 గంటల తర్వాత వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలకు తాళాలే దర్శనమిస్తున్నాయి. మద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే 15 కి.మీ ప్రయాణం చేయాల్సి వస్తున్నదని ప్రజలు వాపోతున్నారు.



12 గంటలకే మూసీ ఉన్న పల్లె దవాఖాన

సిబ్బంది కొరత

దూళిమిట్ట పల్లె దవాఖానలో ఎంబీబీఎస్ డాక్టర్, మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో వైద్యసేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క ఏఎన్ఎం, ఆశా వర్కర్‌తోనే పల్లె దవాఖానను నెట్టుకొస్తున్నారు. వారికి ఇతర పనులు కేటాయించినప్పుడు పల్లె దవాఖాన ఖాళీగా దర్శనమిస్తున్నది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలి

దూళిమిట్ట మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో ప్రభుత్వ వైద్య సేవలు అందక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం, జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

● సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

గజ్వేల్, మార్చి 26: కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని కార్మికశాఖ కార్యాలయంలో ఈ మేరకు మంగళవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 73వ షెడ్యూల్ ఎంప్లాయ్‌మెంట్ 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం కనీస వేతనాలను నిర్ణయిస్తూ, 2024 జనవరి 29న ప్రభుత్వం జారీ చేసిన ప్రాథమిక నోటిఫికేషన్ నిర్ణయం కార్మికుల కడుపు కొట్టేలా ఉందన్నారు. కార్మికుల పొట్టలు కొట్టి యజమానుల కడుపులు నింపేలా ఉందని, కావున వెంటనే ప్రభుత్వం పునః పరిశీలన చేయాలని కోరారు. ఆయనవెంట సీఐటీయూ నాయకులు సురేశ్, సద్దాం, నరేశ్ పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డి తీహార్ జైలుకు వెళ్లక తప్పదు

● కాంగ్రెస్ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక, మార్చి 26: ఆదిభట్లలో భూఆక్రమణకు పాల్పడిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తీహార్‌జైలుకు వెళ్లక తప్పదని కాంగ్రెస్ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకోసమే ఆయన కాంగ్రెస్‌లో చేరడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం దుబ్బాకలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. బాల్‌నగర్‌లో 35 ఎకరాల భూమిని కొంతమంది శాసనసభ్యులతో కలిసి బెదిరించి, అక్రమించుకున్నారన్నారు. అంతే కాకుండా ఆదిభట్లలో ఎకరా 30 కోట్లు విలువ చేసే 7 ఎకరాల భూమిని అక్రమించారన్నారు. అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులతో గత ఎన్నికలలో ఓటుకు రెండువేల రూపాయాల చొప్పున పంచి గెలిచాని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు మచ్చశ్రీనివాస్, అనంతుల శ్రీనివాస్, కాల్వనరేష్, భరత్, కొంగర రవి, ఏసురెడ్డి, పాతూరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



దుబ్బాకలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి



మంటల్లో కాలిపోతున్న హరితహారం మొక్కలు

బెజ్జంకి, మార్చి 26 : హరితహారంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. రైతులకు అవగాహన లేకనో అధికారుల అలసత్వమో కానీ పచ్చగా ఉన్న మొక్కలు, చెట్లు కాలిబూడిదవుతున్నాయి. మండలంలోని గాగిల్లాపూర్ రోడ్డు వెంబడి రైతులు చేను గట్టును తగలబెట్టడంతో రోడ్డు పక్కకు ఉన్న హరిత మొక్కలకు ఆ మంటలు అంటుకుని అగ్నికి ఆహుతయ్యాయి. సంబంధిత శాఖ అధికారులు రోడ్ల వెంబడి ఉన్న మొక్కలను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

మట్టిని తొలగించేందుకు రైతుల యత్నం

● అడ్డుకున్న పోలీసులు

కొండపాక, మార్చి 26 : మండలానికి తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా వచ్చే సాగునీరు వచ్చే కాలువపై మట్టితో వేసిన అడ్డుకట్టను తొలగించడానికి మండలంలోని రైతులు మంగళవారం వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న కుకునూరుపల్లి పోలీసులు రైతులను అక్కడికి వెళ్లకుండా అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల సమయంలో గొడవలు జరగవద్దని ఉద్దేశంతో రైతులను పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. తొగుట సీఐ లతీఫ్ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తొందరలోనే మట్టిని తొలగించి మండలానికి సాగునీటిని అందిస్తామని ఇరిగేషన్ అధికారులు చెప్పడంతో ఆందోళనకు తెరపడింది. రైతుల వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు నీల సత్యం, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ తదితరులు ఉన్నారు.

నర్సారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

● కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విద్యాకుమార్

వర్గల్, మార్చి 26: డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిపై ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అసత్య, అనుచితమైన వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదని వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డవీది విద్యాకుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నర్సారెడ్డికి ఎంతో రాజకీయ చరిత్ర ఉందని, సర్పంచ్ స్థాయి నుంచి జడ్పీటీసీగా, ఎంపీపీగా, డీసీసీబీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా విజయం సాధించుకుంటూ వచ్చిన వ్యక్తి అని అన్నారు. వంటేరు ప్రతాప్‌రెడ్డికి ఎంత రాజకీయ చరిత్ర ఉందో ప్రజలకు తెలుసన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొడుగు జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు గంగుమల్ల శ్రీనివాస్‌రెడ్డి, వాంకార్ ఆనంద్, కొండల్‌రెడ్డి, గుడ్ల శ్రీహరిగౌడ్, సాయికిరణ్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, నాగభూషణం, అంజయ్య, పంజాల సాయి, నర్సగల్ల భాస్కర్ తదిరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న విద్యాకుమార్

10వ వారం బుకింగ్ ఆదాయం రూ.43.76లక్షలు

సిద్దిపేట, మార్చి 26 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల లో భాగంగా పదవవారం రూ.43.76లక్షలు మేర బుకింగ్ ఆదాయం సమ కూరినట్లు ఆలయవర్గాలు తెలిపాయి.

దొంగతనం కేసులో వ్యక్తికి రిమాండ్

దూళిమిట్ట, మార్చి 26: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ముక్క కనకయ్య గతనెల 28న గుర్తుతెలియని వ్యక్తులు తన ఇంట్లో బీరువా పగులగొట్టి 20 వేల నగదు, మూడు తులాల బంగారం దొంగతనం చేశారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన పాత నేరస్థుడైన ముక్క రమేష్‌పై అనుమానంతో విచారించగా నేరాన్ని ఒప్పుకోవడంతో అదుపులోకి తీసుకొని 15 వేల రూపాయలను రీకవరి చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంగళవారం మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట, మార్చి 26 : ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగింది. అధ్యక్షుడిగా సుద్దాల భాస్కర్, కార్యదర్శిగా ఆముదాల రంజిత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అత్తిని హరిత, తాడూరి భరత్, సహాయ కార్యదర్శులుగా పుర్మ రాకేశ్‌రెడ్డి, నాగపురి కిరణ్ ఎన్నికయ్యారు.

ఇంటిస్థలం విషయంలో ఇరువురి మధ్య వాగ్వాదం

మిరుదొడ్డి, మార్చి 26: ఇంటి స్థలం విషయంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్న సంఘటన అక్బర్‌పేట -భూంపల్లి మండలం కూడవెల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన బిక్షపతి, శంకర్ ఇంటి స్థలం విషయంలో గొడవ పడి కొట్టుకున్నారు. ఇదే విషయంపై అక్బర్‌పేట-భూంపల్లి ఎస్ఐని వివరణ కోరగా ఇరువురిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 30న రేబర్తిలో మహాజన సభ

మద్దూరు, మార్చి 26: ఈ నెల 30న మద్దూరు మండలం రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మహాజన సభ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సీఈవో బోయిని శ్రీధర్ తెలిపారు. కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సభకు హాజరు కావలని కోరారు.

పొన్నం ప్రభాకర్‌ను కలిసిన మండల గౌడ సంఘం నాయకలు

సిద్దిపేట, మార్చి 26: రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కొమురవెల్లి మండల గౌడసంఘం నాయకులు మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నాయకులు బుడిగె గురవయ్య, పచ్చిమడ్ల స్వామి, ముత్యం నర్సింహులు తదితరులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మండల గౌడకులస్తుల సమస్యలను విన్నవించారు. కొమురవెల్లి మల్లన్న ఆలయ సమీపంలో గౌడకుల సత్ర నిర్మాణానికి సహకరించాలని ఈ సందర్భంగా వారు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు.

బాలల కథల పోటీ ఫలితాలు విడుదల

నారాయణరావుపేట, మార్చి 26: సుగుణ సాహితీ సమితి సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఉగాది బాలల కథల పోటీ 2024 ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఇందులో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఐదుగురు విద్యార్థులు బహుమతులు సాధించారని సుగుణ సాహితీ సమితి కన్వీనర్ భైతి దుర్గయ్య తెలిపారు. జక్కాపూర్ ఉన్నత పాఠశాల నుంచి పి.వైష్ణవి (తృతీయ), మిద్దె గణేష్ (ప్రత్యేక), గుర్రాల గొంది ఉన్నత పాఠశాల నుంచి బి.రుచిత్ (ప్రత్యేక), లక్ష్మీదేవిపల్లి ఉన్నత పాఠశాల నుంచి పి.సంజన(ప్రత్యేక), యం.హారిక (ప్రత్యేక) బహుమతులు సాధించారని చెప్పారు. బహుమతి పొందిన బాల కథకులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

దుబ్బాక, మార్చి 26: దుబ్బాక కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 19వవార్డుకు చెందిన సుమారు 50మంది మహిళలు కాంగ్రెస్‌లో చేరారు.

ఎంపీడీవో కార్యాలయంలో అరకొర సిబ్బందే

● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

తొగుట, మార్చి 26: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం మండల కేంద్రాల్లో పక్కా భవనాలు నిర్మించి కార్యాలయాలు ఏర్పాటు చేసి, అందుకనుగుణంగా సిబ్బందిని నియమించినప్పటికీ ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. ఎంపీడీవో కార్యలయంలో ఉన్న అరకొర సిబ్బంది డిప్యుటేషన్‌పై వెళ్లడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. తొగుట ఎంపీడీవో కార్యాలయంలో 11 మంది సిబ్బంది ఉన్నారు, అందులో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో చందన, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వనజ, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు నరేందర్, సంపూర్ణ, టైపిస్టు నర్సింగం, నలుగురు అటెండర్‌లు లక్ష్మీనర్సవ్వ, మహేందర్, సాయి ప్రకాశ్, మహిపాల్‌రెడ్డి. కానీ ఇందులో జూనియర్ అసిస్టెంట్ నరేందర్ డిప్యుటేషన్‌పై సిద్దిపేట పంచాయితీరాజ్ కార్యాలయానికి వెళ్లగా, ఇద్దరు అటెండర్‌లు సాయిప్రకాశ్ నారాయణరావుపేట ఎంపీడీవో కార్యాలయానికి, మహిపాల్‌రెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయానికి డిప్యుటేషన్‌పై వెళ్లారు. ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సంపూర్ణ తడ్కపల్లి ఉన్నత పాఠశాల నుంచి డిప్యూటేషన్‌పై ఇక్కడి వచ్చారు. కాగా ఇటీవల కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లారు. దాంతో కార్యాలయంలో సిబ్బంది కొరత వల్ల పనులు సజావుగా సాగడం లేదని తెలుస్తున్నది.



తొగుట మండల ప్రజా పరిషత్ కార్యాలయం

సిబ్బంది డిప్యుటేషన్ రద్దుచేయాలి



తొగుట ఎంపీడీవో కార్యాలయం నుంచి వెళ్లిన సిబ్బంది డిప్యుటేషన్‌ను వెంటనే రద్దు చేసి, ఇక్కడికి పంపించడంతో పాటు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి. ఈ విషయమై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లాం.

- గాంధారి లతా నరేందర్‌రెడ్డి ఎంపీపీ



మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యాధికారి అనారోగ్యరీత్యా వారం క్రితం లీవ్ పెట్టగా, ఇన్‌చార్జి వైద్యాధికారులు విధులకు గైర్హాజరు కావడంతో వైద్యపరీక్షల కోసం వచ్చిన మహిళలు మంగళవారం వెనుదిగారు. సీహెచ్‌వో, హెచ్‌వీ, హెచ్ఎస్, యూడీసీ, ఎల్‌టీ, విధులకు గైర్హాజరయ్యారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఆధ్వర్యంలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని చెబుతున్నా ఇక్కడ వైద్యాధికారులకు, సిబ్బందికి మాత్రం ప్రజల బాధ పట్టడం లేదు.

- మద్దూరు

కంపోస్టు ఎరువుతో రూ.40,600 ఆదాయం



ఎరువు విక్రయానికి సంబంధించిన రశీదును అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట టౌన్, మార్చి 26: సిద్దిపేటలోని మందపల్లి రిసోర్స్ పార్కులో తయారుచేసిన 4,060 కిలోల కంపోస్టు ఎరువును మంగళవారం సయ్యద్ ముక్బాద్ సలీం అనే రైతుకు రూ.40,600 కు విక్రయించినట్లు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి తెలిపారు. ఈ మేరకు మున్సిపాలిటీకి ఆదాయం సమకూరినట్లు ఆమె తెలిపారు. ఎరువు కావలసిన రైతులు మందపల్లి రిసోర్స్ పార్కులో సంప్రదించాలని కోరారు. అనంతరం రైతుకు రశీదు పత్రాన్ని అందజేశారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

దూళిమిట్ట, మార్చి 26: బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు దూళిమిట్ట మండల బీజేపి కమిటీని మంగళవారం ఏన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు రచ్చ సంతోష్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా కోడం యాదగిరి, పుప్పాల కనకరాజు, ప్రధాన కార్యదర్శులుగా ఐలేని మహిపాల్ గౌడ్, భూక్య నరసింహ్మ, కార్యదరిగా రమేష్, కోశాధికారిగా శ్రీరాముల శరత్, అధికార ప్రతినిధిగా భూపాల్, సోషల్ మీడియా కన్వీనర్‌గా దరావత్ శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా నర్సయ్య, లక్ష్మణ్‌లను ఏన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

30 సార్లు రక్తదానం చేసిన యువకుడు



రక్తదానం చేస్తున్న వేణు యాదవ్

చిన్నకోడూరు, మార్చి 26: అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఓ యువకుడు మానవత్వాన్ని చాటుకున్నాడు. సిద్దిపేట పట్టణంలోని ఓ ప్రైవేయిట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్న చిన్నకోడూరు మండలం పెద్దకోడూరుకు చెందిన మూడు రోజుల చిన్నారికి రక్తం అవసరమని తెలుసుకున్న, చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన గుండెల్లి వేణు యాదవ్ మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ఓ బ్లెడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశాడు. తాను రక్తదానం చేయడం ఇది 30వ సారి అని వేణుయాదవ్ తెలిపారు.